మీ గళం.. మా కలం...!
# నమస్తే హైదరాబాద్
www.namasthehyderabad.in
తెలుగు దిన పత్రిక

విలేకరులు కావలెను
నిత్యనూతనంగా వెలువడుతూ విశేష ప్రజాధరణ పొందుతున్న నమస్తే హైదరాబాద్ తెలుగు దినపత్రికకు తెలంగాణ రాష్ట్రం లోని అన్ని జిల్లా, మండల కేంద్రాలలో విలేకరులు కావలెను
సీనియర్‌లకు ప్రాధాన్యం కొత్తవారికి అవకాశం
Ph: 9912580066

రంగా రెడ్డి సంపుటి : 13 సంచిక :165 ఎడిటర్: గొడిశాల సోమయ్య మంగళవారం 12-11-2024 పేజీలు :4 వెల : 2రూ

# అసలు టైం వచ్చేసింది..



**నమస్తే హైదరాబాద్ :** భారత సంస్కృతి చాలా గొప్పదని.. తిండి, బట్టలు వంటి సాయం కోసం మతం మారరంటూ సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. కల్వరి టెంపుల్ పాస్టర్ డా. పి. సతీష్ కుమార్ వాక్యపరిచర్యకు 35 వసంతాలు పూర్తయిన సందర్భంగా సోమవారం (నవంబర్ 11న) ఎల్బీ స్టేడియంలో కృతజ్ఞత కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రేవంత్ రెడ్డి హాజరయ్యారు. తెలంగాణలో మత వివక్షకు చోటులేదని.. మతకల్లోలాలు జరగకుండా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని.. భారత దేశం మత సామరస్యానికి ప్రతీక అని వివరించారు. ఇందిరమ్మ రాజ్యంలో అమలు చేసే సంక్షేమ పథకాలు ప్రతి పేదవాడికి చేర్చేలా బాధ్యతగా పని చేస్తున్నట్టు వివరించారు.
కాంగ్రెస్ ప్రభుత్వంపై విశ్వాసాన్ని ఇలాగే కొనసాగించాలని సీఎం రేవంత్ రెడ్డి కోరారు. దేశంలో ప్రజాస్వామ్య మనుగడకు ప్రమాదం పొంచి ఉందని ఆందోళన వ్యక్తం చేసిన రేవంత్ రెడ్డి.. ప్రజాస్వామ్యాన్ని కాపాడేందుకు రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్ర చేశారని గుర్తు చేశారు. దేశానికి రాహుల్ గాంధీ ప్రధానమంత్రి అయ్యే అసలు సమయం వచ్చేసిందని.. ఆయనకు అందరి మద్దతు ఉండాలని రేవంత్ రెడ్డి కోరారు.
గతేడాది డిసెంబర్ 7న ఇదే ఎల్బీ స్టేడియంలో పేదల ప్రభుత్వం ఏర్పాటు చేస్తూ తాము బాధ్యత తీసుకున్నామని రేవంత్ రెడ్డి తెలిపారు.
చెడును తొలగించి మంచిని పెంచేందుకు కృషి చేస్తున్నానని.. అందరినీ అభినందిస్తున్నానని రేవంత్ రెడ్డి తెలిపారు. భారతీయ సంస్కృతి ఎంతో బలమైందని.. కుల, మతాలకు అతీతంగా ఇక్కడ అందరికీ గౌరవం ఉంటుందని చెప్పుకొచ్చారు. విద్య, వైద్య సేవల్లో క్రిస్టియన్ మిషనరీల కృషి అభినందనీయమని రేవంత్ రెడ్డి కొనియాడారు. విద్య, వ్యాపారంగా మారిన రోజుల్లో అతి తక్కువ ఖర్చుతో క్రిస్టియన్ మిషనరీలు నాణ్యమైన విద్యను అందిస్తున్నాయని వివరించారు. క్రిస్టియన్ మిషనరీలు నిర్వహిస్తున్న ఆసుపత్రులు ఆదర్శమని రేవంత్ రెడ్డి చెప్పుకొచ్చారు.
ప్రతి పేదవాడికి సరైన వైద్యం అందించాలని దివంగత వైఎస్ రాజశేఖర్ రెడ్డి.. రాజీవ్ ఆరోగ్యశ్రీ తీసుకొచ్చారని రేవంత్ రెడ్డి చెప్పుకొచ్చారు. కల్వరీ టెంపుల్‌ను అంత గొప్పగా నిర్వహించడం సతీష్‌కే సాధ్యమైందని అభినందించారు. యువత వ్యసనాలకు బానిస కావడం సమాజానికి తీరని నష్టమని చెప్పుకొచ్చారు. గంజాయి, డ్రగ్స్ పీడ విరగడ చేసేలా సామాజిక బాధ్యతగా భక్తులకు సందేశం ఇవ్వాలని సతీష్‌ని కోరారు. డా.సతీష్ సమాజ సేవకు అంకితమై 35 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఆయనకు రేవంత్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు.

# ఏ దొరనూ వదిలిపెట్టేది లేదు..



**నమస్తే హైదరాబాద్ :** తెలంగాణలో రాజకీయాలు రోజురోజుకు ఆసక్తికరంగా మారుతున్నాయి. అధికార, ప్రతిపక్షాల మధ్య విమర్శలు కొనసాగుతూనే ఉన్నాయి. ప్రస్తుతం రాష్ట్రంలో.. హైడ్రా కూల్చివేతలు, మూసీ ప్రక్షాళన అంశాలు హాట్ టాపిక్‌గా మారగా.. తాజాగా ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో కీలక పరిణామాలు చోటుచేసుకోవటం, ఫార్ములా ఈ కార్ రేసింగ్ విషయంలో కేటీఆర్‌ను అరెస్ట్ చేస్తారంటూ ప్రచారం కావటం.. తీవ్ర చర్చనీయాంశంగా మారాయి. ఫోన్ ట్యాపింగ్ కేసులో మొదటిసారిగా మాజీ ఎమ్మెల్యేకు అధికారులు నోటీసులు జారీ చేయగా.. ఇదే సమయంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఢిల్లీకి వెళ్లటం సర్వత్రా చర్చకు తెరలేపింది. ఇక ఇదే సమయంలో అధికార పార్టీ నేతలు.. కేటీఆర్ ఢిల్లీ టూర్‌పై రకరకాల కామెంట్లు చేస్తున్నారు. ఈ క్రమంలోనే.. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు.ఖమ్మం రూరల్ మండలంలోని వెంకటగిరిలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సోమవారం (నవంబర్ 11న) పర్యటించారు. ఈ సందర్భంగా మాట్లాడిన పొంగులేటి.. కేసీఆర్ దొర పోకడలు గత పదేళ్లు చూశానని.. ఆయన చుట్టూ పెయిడ్ ఆర్టిస్టులను కూర్చోబెట్టుకుని మాట్లాడేవారని ఆరోపించారు. కార్యకర్తలు జారిపోకుండా ఉండేందుకే.. మళ్లీ బీఆర్ఎస్ ప్రభుత్వం వస్తుందంటూ కేసీఆర్ అబద్ధాలు చెబుతున్నారని విమర్శించారు. ఇందిరమ్మ రాజ్యం పేదోడిని కూలగొట్టదని.. కేసీఆర్ తొత్తులు అక్రమంగా కట్టడాలు కడితే వాటిని పేదలకు ఇవ్వడం కోసమే కూల్చుతున్నామంటూ పొంగులేటి చెప్పుకొచ్చారు.
ఈ క్రమంలోనే.. కేంద్ర దర్యాప్తు సంస్థలు ఈడీ, ఐటీ, సీబీఐలపై విమర్శలు చేసే కేటీఆర్ ఇప్పుడు ఎక్కడ ఉన్నావంటూ ప్రశ్నించారు పొంగులేటి. కేంద్ర పట్టణ శాఖ మంత్రితో కేటీఆర్‌కు పని ఏముందని మంత్రి ప్రశ్నించారు. బీఆర్ఎస్ హయంలో నిర్వహించిన ఫార్ములా ఈ కార్ రేసింగ్ వ్యవహారంలో అవకతవకలు జరిగాయని గుర్తించి.. కేసు ఏసీబీకి అప్పగించామని తెలిపారు. ఈ కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న కేటీఆర్ ప్రజాప్రతినిధి కావడంతో అతడిని ప్రశ్నించాలంటే గవర్నర్ అనుమతి తీసుకోవాల్సి ఉంటుందని.. ఇందులో భాగంగానే విచారణకు అనుమతి ఇవ్వాలని కోరుతూ గవర్నర్?కు ఏసీబీ లేఖ రాసి 13 రోజులు అయ్యిందని పొంగులేటి వెల్లడించారు.
కట్టలు తెంచుకున్న

# ఢిల్లీకి కేటీఆర్..



**నమస్తే హైదరాబాద్ :** తెలంగాణ రాజకీయాలు రోజు రోజుకు రసవత్తరంగా మారుతున్నాయి. అధికార, ప్రతిపక్ష పార్టీల మధ్య పచ్చగడ్డి వేసినా భగ్గుమనేలా పరిస్థితులున్నాయి. హైడ్రా కూల్చివేతలు, మూసీ ప్రక్షాళన అంశంతో పాటు పలు అంశాల విషయంలో రాష్ట్రంలో రాజకీయాలు హాట్ హాట్‌గా మారాయి. ఈ నేపథ్యంలో.. మరో కీలక పరిణామం చోటుచేసుకోనుంది. ప్రతిపక్ష పార్టీ నేత, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్.. ఈరోజు ఢిల్లీకి వెళ్లారు. కేంద్ర పెద్దలతో భేటీ కానున్నారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీతోనే కాకుండా కేంద్ర ప్రభుత్వంతోనూ గతం నుంచే బీఆర్ఎస్ పార్టీకి రాజకీయపరమైన శత్రుత్వం కొనసాగుతున్న నేపథ్యంలో.. కేంద్ర పెద్దలతో కేటీఆర్ భేటీ కానుండటం ఇప్పుడు సర్వత్రా చర్చనీయాంశంగా మారింది.అయితే.. ఢిల్లీకి వెళ్తున్న బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్.. తమ పార్టీకి సంబంధించిన పనులు చక్కబెట్టుకోవడానికో, లేదా సొంత పనులపైనో కాదు. ఏకంగా తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి తీరుపై కేంద్రానికి ఫిర్యాదు చేసేందుకే కేటీఆర్ ఢిల్లీకి వెళ్లనున్నట్టు సమాచారం. ఈరోజు (నవంబర్ 11న) ఢిల్లీకి వెళ్లిన కేటీఆర్.. ఇప్పటికే కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్ అప్పాయింట్‌మెంట్ కూడా తీసుకున్నట్టు తెలుస్తోంది. అయితే.. అమృత్ పథకం టెండర్ల విషయంలో సీఎం రేవంత్ రెడ్డి అధికార దుర్వినియోగానికి పాల్పడ్డారని.. కేంద్ర మంత్రికి కేటీఆర్ ఫిర్యాదు చేయనున్నట్టు సమాచారం. అమృత్ పథకం టెండర్లలో సీఎం రేవంత్ రెడ్డి.. తన బావమరిది సృజన్‌రెడ్డికి లాభం చేకూర్చేలా అధికార దుర్వినియోగానికి పాల్పడ్డారని కేటీఆర్ గత కొంతకాలంగా ఆరోపిస్తున్న విషయం తెలిసిందే. కాగా.. ఈ విషయాన్ని కేటీఆర్ ఇప్పటికే లేఖ ద్వారా కేంద్ర మంత్రి దృష్టికి తీసుకెళ్లారు.

# ఎన్ని అడ్డంకులు ఎదురైనా లక్ష్యాన్ని చేరుకుంటాం:



**నమస్తే హైదరాబాద్ :** హైడ్రా వ్యవస్థ దేశవ్యాప్తంగా రావాలనే చర్చ ప్రజల్లో మొదలైందని, ఇటీవల తన బెంగళూరు టూర్లో అక్కడి స్థానికులు హైడ్రా తరహా వ్యవస్థను కోరుకుంటున్నారని హైడ్రా కమిషనర్ రంగనాథ్ అన్నారు. హైదరాబాద్ అశోక్ నగర్లోని సీఎస్‌బీ ఐఏఎస్ అకాడమిలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ.. ఏదైనా మార్పు రావాలంటే యువతతోనే సాధ్యమని పేర్కొన్నారు.ఏదైనా ఉద్యోగం కోసం ప్రయత్నించి రాకపోతే నిరుత్సాహ పడకుండా , దృఢసంకల్పంతో ప్రయత్నిస్తే విజయం సాధిస్తారన్నారు. మనం ఇతర దేశాలకు వెళ్ళినప్పుడు, మన దేశం ఎప్పుడు అలా మారుతుందో అని అనుకుంటామని%ౌ% కానీ మనం మారితే దేశం మారుతుందనే విషయాన్ని గ్రహించలేక పోతున్నామన్నారు. ప్రకృతిని కాపాడటమే లక్ష్యంగా తాము పని చేస్తున్నామని%ౌ% ఇందులో కొన్ని అడ్డంకులు ఎదురైనా తమ లక్ష్యాన్ని చేరుకుంటామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా అకాడమీలో నిర్వహించిన ప్రాజెక్ట్ కల్పతారు 3.0లో సెలెక్ట్ అయిన 200 మంది విద్యార్థులకు రంగనాథ్ యూపీఎస్సీ స్టడీ మెటీరియల్ అందజేశారు. మొదటి పది మందికి ఉచితంగా కోచింగ్ ఇవ్వనున్నట్లు అకాడమీ ఫౌండర్ బాలలత తెలిపారు.

# డ్రగ్స్ నిర్మూలనకు దైవ ఆశీర్వాదమే కావాలి



**నమస్తే హైదరాబాద్ :** హైదరాబాద్, నవంబరు 11 ఇప్పుడు చదువుకున్న యువత, డాక్టర్లు, ఇంజినీర్లు సైతం డ్రగ్స్, గంజాయి వంటి మాదక ద్రవ్యాలకు అలవాటు పడుతున్నారని, ఈ వ్యసనాలను ప్రోత్సహించే వారిని శిక్షించాలని ముఖ్యమంత్రిగా తీవ్రంగా ప్రయత్నిస్తున్నానని, అయినా సరిపోవడం లేదని, వీటి నిర్మూలనకు ఇక దైవ ఆశీర్వాదమే కావాలని సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. ప్రముఖ క్రైస్తవ మత బోధకుడు, కల్వరి టెంపుల్ వ్యవస్థాపకుడు సతీశ్ కుమార్ జన్మదిన వేడుకలు సోమవారం ఎల్బీ స్టేడియంలో జరిగాయి. వీటికి

2లో

# వారిపై ఎస్మా ప్రయోగించండి.



**నమస్తే హైదరాబాద్ :** తెలంగాణలో అన్నదాతల పరిస్థితి దయనీయంగా మారింది. ఆరుగాలం శ్రమించి పండించిన పంటను అమ్ముకుందామంటే మిల్లర్లు కొర్రీలు పెడుతున్నారని మండిపడుతున్నారు రైతులు. సిండికేట్‌గా ఏర్పడి తేమశాతం పేరుతో కోత విధిస్తున్నారన్నారు. తరుగు పేరుతో దోపిడీ చేస్తున్నారని వాపోతున్నారు. ఈ క్రమంలో ధాన్యాన్ని ఎలాంటి షరతులు లేకుండా కొనాలంటూ పలు జిల్లాల్లో అన్నదాతలు ఆందోళన బాట పట్టారు. మిల్లుల ఎదుట రైతులు ధర్నాకు దిగారు. మిల్లర్లు సిండికేట్‌గా ఏర్పడి అన్యాయం చేస్తున్నారని.. తేమశాతం, తరుగు పేరుతో దోపిడీ చేస్తున్నారని ఇలా అయితే ఎలా అంటూ రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అన్నదాతల ఆందోళనలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించారు. ధాన్యం కొనుగోళ్ల విషయంలో రైతులను ఇబ్బందిపెట్టే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు.రైతులను ఇబ్బంది పెట్టే వ్యాపారులపై అవసరమైతే ఎస్సెన్సియల్ సర్వీసెస్ మెయింటెనెన్స్ యాక్ట్ (%జూహీూ%) చట్టం కింద చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. రాష్ట్రవ్యాప్తంగా అక్కడక్కడ రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్న సంఘటనలు దృష్టికి రావటంతో స్పందించిన ముఖ్యమంత్రి వెంటనే సంబంధిత అధికారులతో సోమవారం మాట్లాడారు. ౖతులు పండించిన పంట ఉత్పత్తుల కొనుగోళ్లలో మోసాలకు పాల్పడటం, రైతులను గందరగోళానికి గురి చేయటం, రైతులను వేధించటం లాంటి సంఘటనలపై కఠినంగా వ్యవహరించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు.రాష్ట్రమంతటా ధాన్యం కొనుగోళ్లు సాఫీగా జరిగేలా అన్ని జిల్లాల కలెక్టర్లు తగిన చర్యలు తీసుకోవాలని, ఎక్కడైనా ఇబ్బందులుంటే వెంటనే ఉన్నతాధికారులతో మాట్లాడి పరిష్కరించాలని ముఖ్యమంత్రి సూచించారు.

# డ్రగ్స్ నిర్మూలనకు దైవ ఆశీర్వాదమే కావాలి

ముఖ్య అతిథిగా పాల్గొన్న సీఎం రేవంత్ మాట్లాడుతూ.. డ్రగ్స్ వంటి వ్యసనాలకు వ్యతిరేకంగా ప్రతి ఆదివారం టెంపుల్‌లో ప్రచారం చేయాలని, సామాజిక బాధ్యతగా సందేశాల్లో దీనిని ప్రస్తావించాలని కోరారు. అన్నం పెట్టారనో, దుప్పట్లు ఇచ్చారనో తరతరాలుగా ఆచరిస్తున్న మతాన్ని వదిలి ఇతర మతాల్లోకి మారేంత బలహీనులు మన భారతీయులు కాదని చెప్పారు. విశ్వాసాన్ని ఆచరించడం, మతాన్ని స్వీకరించడం రాజ్యాంగం కల్పించిన హక్కు అని, దానిని కాపాడే బాధ్యతను పాలకులుగా తాము తీసుకుంటామని హామీ ఇచ్చారు. రాష్ట్రంలో ఎవరూ మత వివక్షకు గురికాకుండా, మత వివక్ష దాడులు జరగకుండా కట్టడి చేసే బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానిదని, అక్కడక్కడ చెదురుమదురు ఘటనలు జరుగుతున్నా.. దాడులకు పాల్పడే వారిని శిక్షించే బాధ్యతను తీసుకుంటున్నామని చెప్పారు.

# శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి కమాన్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న బిఆర్ఎస్ నాయకులు





మేడిపల్లి (నమస్తే హైదరాబాద్): పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 3వ డివిజన్ సత్యనారాయణపురం నందు గల శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామీ దేవాలయ ముఖద్వారం (కమాన్) ప్రారంభోత్సవంలో బీఆర్ఎస్ నాయకులు జక్క వెంకట్ రెడ్డి, కార్పొరేటర్ దొంతిరి హరిశంకర్ రెడ్డి పాల్గొని దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి వారి ఆశీర్వాదాలు తీసుకున్నారు.అనంతరం బోడిగే ఉదయ్ కుమార్ గౌడ్ పుట్టినరోజు సందర్భంగా వారికి షాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేసారు.ఈ కార్యక్రమంలో శ్రీ దుర్గామల్లేశ్వరస్వామి దేవాలయ కమిటి అధ్యక్షులు రాజశేఖర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి రామ్ రెడ్డి, సత్యనారాయణపురం కాలనీ అధ్యక్షులు శశిధర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి ధీరజ్ రెడ్డి, వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు మల్లారెడ్డి, ప్రాధాన కార్యదర్శి కృష్ణ రెడ్డి, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ హరి హర పుత్ర శ్రీ ధర్మశాస్త్ర 30వ మండల పూజలు



కాజిపేట్ నవంబర్ 11 నమస్తే హైదరాబాద్ శీ హరి హరపుత్ర శ్రీ ధర్మశాస్త్ర వారి 30 వ మండల పూజలను పునస్కరించుకుని పత్రిక ప్రతి నిదులను ఆహ్వానించి ఈరోజు దేవాలయం ప్రాంగణంలో సమావేశం నిర్వహించడం జరిగినది. పత్రిక ప్రతినిధుల సమావేశం లో 30వ మండల పూజలలో భాగంగా దేవాలయ %శీ% లో జరుగు కార్యక్రమంలో గురించి వివరించడం జరిగినది ధ్వజారోహణము, నిత్య అన్న ప్రసాద వితరణ,శ్రీదేవి భూదేవి సమేత విష్ణు కళ్యాణము, హరట్టు (మెట్టుగుట్టరామలింగే శ్వరస్వామి) దేవాలయం మడి కొండ , శ్రీశ్రీశ్రీ వల్లి దేవ సమేత శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి కళ్యాణము, 30వ మండల పూజలు కార్యక్రమముల ఆహ్వాన పత్రికను ఈరోజు పత్రిక ప్రతినిధుల సమక్షంలో దేవాలయం గురు స్వాములు విడుదల చేయడమైనది.

ఈ కార్యక్రమంలో దేవాలయం గురు స్వాములు అయ్యప్పలు

పాల్గొనడం జరిగింది. బుర్ర జనార్ధన్ గురుస్వామి ఆకుల పాపయ్య బంగారి కుమారస్వామి ఆవాల పురుషోత్తం రెడ్డి పిల్లల కుమారస్వామి కేదారి, సంపత్, పాక శ్రీనివాస్ విజయ్,నల్లికాంత్ దశరథం ఆరురి సాంబయ్య,నటరాజు రమేష్ మణికంఠ ఫ్లవర్, భద్రారెడ్డి, కృష్ణ.%తీశ్రీఎ/శీం%,దేగల శ్రీధర్,శ్రీధర్ మెడికల్స్, దండిగం సదానందం,బ్రహ్మచారి, సమయ చారి,రాజేష్ తదితర అయ్యప్ప భక్తులు ఈ కార్య క్రమం లో పాల్గొనడం జరిగింది

# విద్యకు పేదరికం అడ్డు కాదు

**ప్రభుత్వమిచ్చే అవకాశాలతో ఉన్నత స్థాయికి ఎదగాలి**

**పేదింటి బిడ్డలకు పెద్దన్న... మనసున్న మారాజు మా సామేలన్న**

**పేదరికం చదువుకు అడ్డు కాకూడదు**

**పేద విద్యార్థినికి ఆర్థిక సాయం అందజేసిన ఎమ్మెల్యే మందుల సామేల్**



నమస్తే హైదరాబాద్ తుంగతుర్తి ప్రతినిధి నవంబర్ 11: విద్య,వైద్యం విషయంలో అన్నా అంటే.. నేనున్నా అని ఆదుకునే మంచి మనసున్న నాయకుడు ఆయన. సమస్య ఏదైనా తన దృష్టికి వచ్చిన వెంటనే సంబంధిత అధికారులతో మాట్లాడి పరిష్కరించడంలో ముందుంటున్నాడు మన ఎమ్మెల్యే మందుల సామెల్. మండల పరిధిలోని వెంపటి గ్రామానికి చెందిన కొండగడుపుల మహేశ్వరి తండ్రి ముత్తయ్య అనే నిరుపేద దళిత బిడ్డ ఐదవ తరగతి నుండి ఇంటర్మీడియట్ వరకు సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలో విద్యనభ్యసించింది. డాక్టర్ కావాలనే కోరికతో మొదటి ప్రయత్నంలోనే నీట్ లో ప్రతిభ కనబరిచి కామినేని దంత వైద్య కళాశాలలో బిడిఎస్ సీటు సాధించారు. కానీ కాలేజీ ఫీజు కట్టలేని ఆ..నిరుపేద బిడ్డ కు ఆర్థిక సమస్యలు గుదిబండగా మారడంతో సీటు వదులుకోవాల్సి వచ్చింది. అయినప్పటికీ పట్టు వదలక, చదువుపై ఉన్న మమకారం చంపుకోలేక ఎంసెట్ పరీక్ష రాయడంతో ఈ సంవత్సరం హైదరాబాదులోని అగ్రికల్చర్ కళాశాలలో సీటు వచ్చింది. అయినప్పటికీ కాలేజీ లో హాస్టల్ ఫీజు, సెమిస్టర్ ఫీజులు ఉంటాయి కాబట్టి అట్టి ఫీజులకు ఆర్థిక సమస్యలు ఎదురవడంతో పాటు తండ్రి పెరాలసిస్ బాధితుడు కావడంతో దిక్కుతోచని స్థితిలో ఉన్న నిరుపేద విద్యార్థిని పరిస్థితిని కాంగ్రెస్ పార్టీ మండల నాయకురాలు దాయం ఝాన్సీ రాజిరెడ్డి తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్ దృష్టికి తీసుకువెళ్లగా మహేశ్వరి చదువు అండగా నిలిచారు. ఆ విద్యార్థిని విద్యాభ్యాసానికి అండగా ఉంటానని భరోసనిచ్చారు. ఆమె తల్లిదండ్రులను హైదరాబాద్ కు పిలిపించి లక్ష రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సామేల్ మాట్లాడుతూ...ప్రభుత్వం కల్పించే అవకాశాలతో విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగాలని తుంగతుర్తి ఎమ్మెల్యే చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం విద్య, వైద్య రంగాల అభివృద్ధికి ప్రత్యేక ప్రాధన్యత నిస్తుందన్నారు. విద్య ద్వారానే సమాజంలో ప్రతి ఒక్కరికి ఆత్మగౌరవం పెరుగుతుందని చెప్పారు. పేదరికం దేనికి అడ్డుకాదని విద్యలో ప్రతిభ కనబరిస్తే ఉన్నత స్థాయిలో రాణిస్తారన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్య రంగానికి కోట్ల రూపాయలు కేటాయించిదని ఆయన చెప్పారు.లక్ష్యం ఉన్నతమైతే ఏదైన సాధిస్తారని ఆయన విద్యార్థులకు హితబోధ చేశారు. రాష్ట్ర ప్రభుత్వ సహకారంతోనే పేద విద్యార్థులు విద్యలో రాణిస్తున్నారని చెప్పారు. దాతలు అందించిన ఆర్థిక సహకారంను పొందినవారు తిరిగి సమాజానికి తమ దాతృత్వంను చాటాలని కోరారు. కాగా తన విద్యకు సహకారం అందించిన ఎమ్మెల్యేకు మహేశ్వరి తో పాటు ఆమె తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలిపారు. వారి వెంట కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు చింతకుంట్ల వెంకన్న, గ్రామ శాఖ అధ్యక్షుడు సగ్గం నర్సయ్య, తదితరులు ఉన్నారు.

# ఉరి వేసుకుని యువకుడి మృతి



ఘట్కేసర్ నవంబర్ 11 (నమస్తే హైదరాబాద్) మేడ్చల్ జిల్లా, ఘట్కేసర్ పోలీస్ స్టేషన్ పరిధిలో బాలాజీ నగర్ గీత మందిర్ పక్కన ఓ ఇంట్లో కనుకుర్తి సుభాష్ (23) ఉరి వేసుకున్నాడని చూసి స్థానికులు వెంటనే ఘట్కేసర్ ప్రభుత్వ హాస్పిటల్ కి తరలించగా అప్పటికే మృతి చెందాడని వైద్యులు తెలిపారు. అనుమానస్పద మృతిగా కేసు నమోదు చేసి పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# ఎన్టీపీసీ బీటీ రోడ్డు పనులను పరిశీలించిన కొండల్ రెడ్డి



పోచారం నవంబర్ 11 (నమస్తే హైదరాబాద్) మేడ్చల్ జిల్లా, ఘట్కేసర్ మండల్, పోచారం మున్సిపల్ పరిధిలోని అన్నోజిగూడ ఎన్టీపీసీ రోడ్డు నుండి మోడీ రోడ్డు వరకు 550మీటర్ల పొడవు, 8మిటర్ల వెడల్పు తో మున్సిపల్ సాధారణ నిధులు 30లక్షలు, స్పెషల్ డెవలప్మెంట్ నిధులు 30లక్షలు, మొత్తం 60 లక్షల అంచనా వ్యయం తో వేస్తున్న బీటీ రోడ్డు పనులను పరిశీలించిన పోచారం మున్సిపల్ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి.

కొండల్ రెడ్డి మాట్లాడుతూ నాణ్యత ప్రమాణము పాటించాలని అధికారులను ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో కమిషనర్ విరా రెడ్డీ, కో ఆప్షన్ సభ్యులు అక్రమ్ అలి,నాయకులు నల్లవెల్లి శేఖర్ ముదిరాజ్, నర్రి కషయ్య,సమాల బుచ్చి రెడ్డి, మోటుపల్లి శ్రీనివాస్ అకిటి బల్ రెడ్డీ, అబ్బవతి నరసింహ, కె ఎం రెడ్డి, జితేందర్ నాయక్,హనుమంతు, చక్రపాణి, తవు నాయక్,రాజేశ్వర్ రెడ్డి, నల్ల వెల్లి మురళీ రఘురాం రెడ్డి,కొమ్ముల ప్రశాంత్, తిలక్ నాయక్,శ్రీధర్ గౌడ్, శేఖర్,నర్సింహులు,గణేష్,నరేష్, కషి నాయక్ వివిధ కాలనీవాసులు మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే ను పరిశీలించిన ఎంపీడీవో ఏ ఆంజనేయులు,



నమస్తే హైదరాబాద్ : లింగాల మండలంలోని సురాపూర్, మగ్దంపూర్ గ్రామాలలో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సామాజిక, ఆర్థిక,విద్య, ఉపాధి, రాజకీయ, మరియు కుల సర్వే, సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే ను ఎంపీడీవో ఏ ఆంజనేయులు, ఎంపీ ఓ చంద్రశేఖర్, నోడల్ అధికారి సీతారాము లు పాల్గొని ఇంటింటి సమగ్ర సర్వేను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల ఎన్యూమరేటర్లు పాల్గొన్నారు.

# ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

నమస్తే హైదరాబాద్ : రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలంలో వివిధ గ్రామాలలో పడకల్ తలకొండపల్లి వెల్జల్ గ్రామలలో వరి ధాన్యం వడ్ల కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన కల్వకుర్తి శాసనసభ్యులు ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ వడ్ల కొనుగోలు కేంద్రాలను రైతులందరూ వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో తలకొండపల్లి మండల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు డోకురి ప్రభాకర్ రెడ్డి కిసాన్ సెల్ రాష్ట్ర నాయకులు మోహన్ రెడ్డి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు యాట నరసింహ టిపిసిసి సభ్యులు శ్రీనివాస్ గౌడ్ సింగల్ విండో చైర్మన్ గట్ల కేశవరెడ్డి డిసిసి జిల్లా అధ్యక్షులు భగవాన్ రెడ్డి డిసిసి జిల్లా కార్యవర్గ సభ్యులు అంజయ్య గుప్తా బ్లాక్ కాంగ్రెస్ కార్యదర్శి డిగ్రీ కృష్ణ మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు చెన్నకేశవులు పయ్యావుల రమేష్ యాదవ్ శ్రీనివాస చారి జైపాల్ రెడ్డి వెల్జల్ మాజీ ఎంపిటిసి అంబాజీ మాజీ ఉప సర్పంచ్లు అజీజ్ నరసింహ. మరియు వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు చల్ల వెంకట్ రెడ్డి బక్కిరాఘువేందర్ వద్దే రాజు రవికిరణ్ రెడ్డి ప్రదీప్ రెడ్డి రేణు రెడ్డి డేవిడ్ పవన్ వాల్మీకి అభిమానులు రైతులు ప్రజలు ఈ కార్యక్రమంలో సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయడం జరిగింది

# సర్వేను పకడ్బందీగా నిర్వహించాలి -జిల్లా కలెక్టర్



నమస్తే హైదరాబాద్ :
సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు. సోమవారం తుర్కపల్లి మండల కేంద్రంలో నిర్వహిస్తున్న సర్వేను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సర్వే జిల్లా యంత్రాంగం, అధికారులు నిర్విరామంగా పనిచేస్తున్నారని అన్నారు. ఎన్యుమరేటర్స్ ఇంటింటికి వచ్చి సర్వే నిర్వహించే సమయంలో ఇంటిలో ఉన్నవారు రేషన్ కార్డు, ఆధార్ కార్డులు, ధరణి పాస్ పుస్తకం ను అందుబాటులో ఉంచుకోవాలని అన్నారు. లేని పక్షాన అధికారులకు ఆలస్యము, ఇబ్బంది కలుగుతుందని అన్నారు. సర్వేలో పొందుపరిచిన అంశాలను ప్రతి కుటుంబ సభ్యుడు చెప్పాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్ గుర్రం సురేష్ ,తహసిల్దార్ దేశ్య నాయక్, ఎంపీడీవో ఝాన్సీ లక్ష్మీబాయి, ఆర్ఐలు జహంగీర్, రామారావు, ఏఎస్ఓ శ్రీనివాస్, పంచాయితీ కార్యదర్శి శైలజ,తదితరులు పాల్గొన్నారు.

# సమగ్ర ఇంటింటి కుల సర్వేను పర్యవేక్షించిన ఎంపీడీవో



నమస్తే హైదరాబాద్ :
మండలంలోని ఇంటింటి కుల సర్వేలు ఈరోజు మండలాభివృద్ధి అధికారి రాములు నాయక్ సింగారం గ్రామాన్ని సందర్శించారు. ఎంపీడీవో మాట్లాడుతూ సమగ్ర సర్వే అనుకున్న సమయానికి పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. వీరి వెంట ఎంపీఓ లోకేశ్వర్ రెడ్డి,పంచాయతీ కార్యదర్శి పాల్గొన్నారు.

# నిరుపేద విద్యార్థికి ఆర్థిక సాయం అందజేసిన మందుల సామెల్

1, విద్యకు పేదరికం అడ్డు కాదు
2 ప్రభుత్వమిచ్చే అవకాశాలతో ఉన్నత స్థాయికి ఎదగాలి
3 పేదింటి బిడ్డలకు పెద్దన్నగా... మనసున్న మారాజు మా సామేలన్న



నమస్తే హైదరాబాద్ :
విద్య,వైద్యం విషయంలో అన్నా అంటే.. తానున్నా అని ఆదుకునే మంచి మనసున్న నాయకుడు ఆయన. సమస్య ఏదైనా తన దృష్టికి వచ్చిన వెంటనే సంబంధిత అధికారులతో మాట్లాడి పరిష్కరించడంలో ముందుంటున్నాడు మన ఎమ్మెల్యే మందుల సామెల్. మండల పరిధిలోని వెంపటి గ్రామానికి చెందిన కొండగడుపుల మహేశ్వరి అనే నిరుపేద దళిత బిడ్డ ఐదవ తరగతి నుండి ఇంటర్మీడియట్ వరకు సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలో విద్యనభ్యసించింది. డాక్టర్ కావాలనే కోరికతో మొదటి ప్రయత్నంలోనే నీట్ లో ప్రతిభ కనబరిచి కామినేని దంత వైద్య కళాశాలలో బిడిఎస్ సీటు సాధించారు. కానీ కాలేజీ ఫీజు కట్టలేని ఆ..నిరుపేద బిడ్డ కు ఆర్థిక సమస్యలు గుదిబండగా మారడంతో సీటు వదులుకోవాల్సి వచ్చింది. అయినప్పటికీ పట్టు వదలక, చదువుపై ఉన్న మమకారం చంపుకోలేక ఎంసెట్ పరీక్ష రాయడంతో ఈ సంవత్సరం హైదరాబాదులోని అగ్రికల్చర్ కళాశాలలో సీటు వచ్చింది. అయినప్పటికీ కాలేజీ లో హాస్టల్ ఫీజు, సెమిస్టర్ ఫీజులు ఉంటాయి కాబట్టి అట్టి ఫీజులకు ఆర్థిక సమస్యలు ఎదురవడంతో పాటు తండ్రి పెరాలసిస్ బాధితుడు కావడంతో దిక్కుతోచని స్థితిలో ఉన్న నిరుపేద విద్యార్థిని పరిస్థితిని కాంగ్రెస్ పార్టీ మండల నాయకురాలు దాయం ఝాన్సీ రాజిరెడ్డి తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్ దృష్టికి తీసుకువెళ్లగా మహేశ్వరి చదువు అండగా నిలిచారు. ఆ విద్యార్థి విద్యాభ్యాసానికి అండగా ఉంటానని భరోసనిచ్చారు. ఆమె తల్లిదండ్రులను హైదరాబాద్ కు పిలిపించి లక్ష రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సామెల్ మాట్లాడుతూ...ప్రభుత్వం కల్పించే అవకాశాలతో విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగాలని తుంగతుర్తి ఎమ్మెల్యే చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం విద్య, వైద్య రంగాల అభివృద్ధికి ప్రత్యేక ప్రాధన్యత నిస్తుందన్నారు. విద్య ద్వారానే సమాజంలో ప్రతి ఒక్కరికి ఆత్మగౌరవం పెరుగుతుందని చెప్పారు. పేదరికం దేనికి అడ్డుకాదని విద్యలో ప్రతిభ కనబరిస్తే ఉన్నత స్థాయిలో రాణిస్తారన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్య రంగానికి కోట్ల రూపాయలు కేటాయించిదని ఆయన చెప్పారు.లక్ష్యం ఉన్నతమైతే ఏదైన సాధిస్తారని ఆయన విద్యార్థులకు హితబోధ చేశారు. రాష్ట్ర ప్రభుత్వ సహకారంతోనే పేద విద్యార్థులు విద్యలో రాణిస్తున్నారని చెప్పారు. దాతలు అందించిన ఆర్థిక సహకారంను పొందినవారు తిరిగి సమాజానికి తమ దాతృత్వంను చాటాలని కోరారు. కాగా తన విద్యకు సహకారం అందించిన ఎమ్మెల్యేకు మహేశ్వరి తో పాటు ఆమె తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలిపారు. వారి వెంట కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు చింతకుంట్ల వెంకన్న, గ్రామ శాఖ అధ్యక్షుడు సగ్గం నరసయ్య, తదితరులు ఉన్నారు.

# వడ్ల కొనుగోలు కేంద్రాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలి



నమస్తే హైదరాబాద్ :
రైతులు దాన్యం కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అయినాల చైతన్య మహేందర్రెడ్డి అన్నారు. తుర్కపల్లి మండలం తిరుమలపూర్ గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన వడ్ల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కో-ఆపరేటివ్ అధికారి ప్రవీణ్, పిఏసిఎస్ చైర్మన్ సింగిరెడ్డి నరసింహారెడ్డి, ఏఎంసీ డైరెక్టర్ పట్టు నాయక్, తహసిల్దార్ దేశ నాయక్, ఎంపీడీవో ఝాన్సీ లక్ష్మీబాయి, కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ చాడ భాస్కర్ రెడ్డి, నాయకులు ఎరుకలి వెంకటేష్ గౌడ్, సముద్రాల వెంకటేష్, చాడ కరుణాకర్ రెడ్డి, ఏఈఓ ఉమారాణి, పంచాయతీ కార్యదర్శి జ్యోతి ,రైతులు పాల్గొన్నారు.

# ఆలయాల దర్శనానికి ఆర్టీసీ ప్రత్యేక బస్సులు



నమస్తే హైదరాబాద్ :
పవిత్ర కార్తీక మాసం సందర్భంగా ప్రసిద్ధ ఆలయాల సందర్శనకు ఆర్టీసీ చెంగిచెర్ల డిపో నుండి ప్రత్యేక బస్సులను నడుపుతున్నట్లు ఆర్టీసీ చెంగిచెర్ల డిపో మేనేజర్ కే. కవిత తెలిపారు. ఘట్ కేసర్ పట్టణంలోని ఆర్టీసీ బస్ స్టేషన్ లో సోమవారం ఆమె మాట్లాడుతు కార్తీక మాసం పురస్కరించుకుని భక్తులు దైవ క్షేత్రాలను దర్శించుకోవటానికి అనుకూలంగా దివ్యదర్శిని ప్యాకేజ్ టూర్ %స్తరంతీషిఎబం. అఅ% వెబ్ సైట్ లో టూరిజం ప్యాకేజీ నందు ఆన్ లైన్ టిక్కెట్లు బుక్ చేసుకోవచ్చని చెప్పారు. ఆర్టీసీ చెంగిచెర్ల డిపో నుండి ప్రతి శని, ఆదివారాలతో పాటు భక్తులు కోరితే సోమవారం కూడ ప్రత్యేక బస్సులు నడుపనున్నట్లు చెప్పారు. 35 మందికి పైగా భక్తులు ఉన్నచో వారు కోరిన చోటు నుండి బస్సు సౌకర్యం కల్పిస్తామన్నారు. ఉదయం 7 గంటలకు చెంగిచెర్ల నుండి బస్సు బయలు దేరి ఉప్పల్ రింగ్ రోడ్డు నుండి ఘట్ కేసర్ మీదుగా చీరాల లక్ష్మీనర్సింహ్మా స్వామి దేవాలయం, కీసరగుట్ట ఆలయం, రత్నాలయం, బద్రీనాథ్ ఆలయం, వర్గల్ సరస్వతి దేవాలయం, కొమురవెల్లి మల్లన్న దేవాలయం, కొండ పోచమ్మ ఆలయాలను దర్శించుకుని తిరిగి రాత్రి 8 గంటలకు చెంగిచెర్ల చేరుకుంటుందని చెప్పారు. దివ్యదర్శిని ప్రత్యేక బస్సులో పెద్దలకు రూ.500, పిల్లలకు రూ.300 ఉంటుందని చెప్పారు. భక్తుల సౌకర్యార్థం దివ్య దర్శనాల కొరకు ఆర్టీసీ కల్పిస్తున్న ఈ సదవకాశాన్ని భక్తులు వినియోగించుకోవాలని ఆమె కోరారు.

# ఆర్డీవోను కలిసిన రేషన్ డీలర్లు



నమస్తే హైదరాబాద్ :
భువనగిరి పట్టణంలో నూతనంగా ఆర్డీవో గా కృష్ణారెడ్డి బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా యాదాద్రి భువనగిరి జిల్లా రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు ఎలగల రాజయ్య మరియు మండల అధ్యక్షులు గంగాదేవి మహేష్ కలిసి కలిసి, బోకే అందజేసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.వారితోపాటు జిల్లా గౌరవాధ్యక్షులు మన్నే యాదగిరి మండల ఉపాధ్యక్షులు చింతల మల్లేశం అమృతమ్మ అశోక్ కృష్ణ రమేష్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# కరెన్సీ నోట్ల పై అంబేద్కర్ ఫోటో ముద్రించాలి.......

డిసెంబర్ 4న చలో ఢిల్లీ....
గోడ ప్రతుల ఆవిష్కరణ....



నమస్తే హైదరాబాద్ : ఆర్బిఐ స్ఫూర్తి ప్రదాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఫోటోను, కరెన్సీ నోట్ల పై ముద్రించాలని డిమాండ్ చేస్తూ డిసెంబర్ 4 న చలో ఢిల్లీ గోడ ప్రతులను సోమవారం జిల్లా కేంద్రంలోని ఎస్ వి హొటల్ లో నాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ ఫోటో సాధన సమితి జాతీయ అధ్యక్షులు డాక్టర్ జేరిపోతుల పరశురామ్ మాట్లాడుతూ 1921 లో ఇంపీరియల్ బ్యాంకు కుప్పకూలినప్పుడు 1923లో డా బి ఆర్ అంబేద్కర్ ఆర్థిక కోణాన్ని దృష్టిలో ఉంచుకొని "రూపాయి దాని సమస్య- పరిష్కార మార్గం" అనే పుస్తకాన్ని వ్రాసి అప్పటి బ్రిటిష్ ప్రభుత్వం యొక్క హిల్టాన్ యంగ్ కమిషన్, రాయల్ కమిషన్, సైమన్ కమిషన్ లకు అందజేసిన ఫలితంగా 1935 ఏప్రిల్ 1న "రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా" ను బ్రిటిష్ ప్రభుత్వం ఏర్పాటు చేసిందని ఆయన అన్నారు. కానీ ఇంతవరకు అంబేద్కర్ ఫోటో కరెన్సీ నోట్లు పై లేకపోవడం విచారకరమని ఆయన అన్నారు. కేంద్ర ప్రభుత్వం వెంటనే కరెన్సీ నోట్లపై డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ ఫోటో ముద్రించాలని డిమాండ్ చేస్తూ డిసెంబర్ 4, 5 6, తేదీలలో ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద నిర్వహించే మహా ధర్నాను జయప్రదం చేయాలని ఆయన కోరారు. చలో ఢిల్లీ గోడ ప్రతుల ఆవిష్కరణ కార్యక్రమం లో కరెన్సీ నోట్ల పై అంబేద్కర్ ఫోటో సాధన సమితి యాదాద్రి భువనగిరి జిల్లా చైర్మన్ కొడారి వెంకటేష్, జిల్లా సలహాదారులు బట్టు రాంచంద్రయ్య, జిల్లా నాయకులు జాగిల్లపురం ఐలయ్య, బత్తిని సుమన్, ఇంజ పద్మ తదితరులు పాల్గొన్నారు

# కులాల జాబితాలో మా కులమేది?

నమస్తే హైదరాబాద్ : సమగ్ర కుటుంబ సర్వేలో కులాల జాబితాలో తమ కులం పేరు లేదంటూ కామారెడ్డి జిల్లా పెద్దకొడ్‌పగల్ మండలంలో 2 వేల మథుర లంబాడా కుటుంబాలు సర్వేను బహిష్కరించాయి. విషయం తెలుసుకుని బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి సోమవారం మండలంలోని పెద్ద దేవిసింగ్‌తండాకు వెళ్లి తండావాసులతో చర్చించి సర్వేకు సహకరించాలని చెప్పారు. అయినా వారు అందుకు ఒప్పుకోలేదు. జాబితాలో 240 కులాల పేర్లలో తమ కులం పేరు మధుర అని ఉందని, అది సరికాదని కిరణ్మయికి విన్నవించారు. తమ కులం పేరు మథుర లంబాడా, కాయితా లంబాడా, లబానా లంబాడాగా ఉండాలని, ఇలా లేనికారణంగా సర్వేలో పాల్గొనబోమని తేల్చి చెప్పారు. విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని సబ్ కలెక్టర్ చెప్పినా వారు సర్వేకు ఒప్పుకోలేదు. దాంతో మండలంలోని టికారాం, కుబ్యానాయక్, పోచారం, చావునితాండా, రాములు నాయక్, జగన్నాథపల్లి, అంజనీ, కొడ్‌పగల్,మన్సూర్‌రాం, సముందర్‌తాండ,ధర్మపురి తాండాల పరిధిలో సర్వే నిలిచిపోయింది. మరోవైపు సోమవారం ఖమ్మం నగరంలో సమగ్ర సర్వే స్టిక్కర్‌ను ఇంటికి బదులు ఓ కారుకు అంటించడం చర్చనీయాంశంగా మారింది. ఖమ్మం నగర పాలక సంస్థ పరిధిలోని 1,68,875 నివాసాలకు స్టిక్కరింగ్ కార్యక్రమం సోమవారం పూర్తయింది. 58వ డివిజన్‌లో ఎం రాధాకృష్ణ అనే వ్యక్తి ఇంటి మొదటి అంతస్థులో ఉంటున్నారు. అయితే సర్వే సిబ్బంది తన నివాసానికి కాకుండా పార్కింగ్ లోని తన కారుకు సర్వే స్టిక్కర్ అంటించి వెళ్లారని రాధాకృష్ణ ఫోన్‌లో 'ఆంధ్రజ్యోతి'కి తెలిపారు. ఘటనపై స్పందించిన ఖమ్మం కేఎంసీ ఇన్‌చార్జ్ కమిషనర్ శ్రీజ.. ఘటనపై విచారణ జరిపి సంబంధిత సిబ్బందిపై చర్యలు తీసుకుంటామని చెప్పారు.

# సినిమా



## 45 ఏళ్ల వయసులో రెండో పెళ్లి చేసుకున్న ఆ స్టార్ డైరెక్టర్..



ప్రస్తుతం దర్శకుడు క్రిష్ జాగర్లమూడి అనుష్క శెట్టి ప్రధాన పాత్రలో నటిస్తున్న 'ఘాటీ' చిత్రం కోసం సిద్ధమవుతున్నాడు. ఇటీవలే విడుదలైన ఈ చిత్రానికి సంబంధించిన టీజర్ ఇప్పటికే సంచలనం సృష్టించింది. ఇది ఇలా ఉంటే క్రిష్ తాజాగా రెండో పెళ్లి చేసుకున్నారు. గైనకాలజిస్ట్ ప్రీతి చల్లాను వివాహం చేసుకున్నారు. కుటుంబసభ్యుల సమక్షంలో ఆమెకు మూడుముళ్లు వేశారు. దీనికి సంబంధించిన ఫోటోలను సినీవర్గాలు సోషల్ మీడియాలో షేర్ చేసి వీరిద్దరికి విషెస్ చెప్పాయి. ఈ నెల 16న రిసెప్షన్ కూడా ఉంటుందని తెలుస్తుంది. క్రిష్ 2016లో మొదటి వివాహం చేసుకొని 2018లో విడాకులు తీసుకున్నాడు.క్రిష్, ప్రీతిలకు ఇది రెండవ వివాహమే అని చెప్పాలి. క్రిష్ గతంలో డాక్టర్ రమ్యను వివాహం చేసుకున్నాడు. 2018 లో విడాకులు తీసుకున్నాడు. ప్రీతి చల్లా క్రిష్ స్వస్థలమైన గుంటూరులోని ప్రసిద్ధ చల్లా కుటుంబానికి చెందినది. వారు చాలా కాలంగా కుటుంబ స్నేహితులుగా ఉన్నారని, నెమ్మదిగా, వీరిద్దరి సంబంధం స్నేహితులు నుండి వివాహం వరకు దారి తీసిందని తెలుస్తుంది. డాక్టర్ ప్రీతి చల్లా 2007 నుండి మెడిసిన్ ప్రాక్టీస్ చేస్తున్నారు. ఆమె చెన్నైలోని శ్రీ రామచంద్ర విశ్వవిద్యాలయంలో %వీదీదీూ% చేసింది. అక్కడ ఆమె డిస్టింక్షన్‌తో పట్టభద్రురాలైంది. అదే సంస్థ నుండి ప్రసూతి మరియు గైనకాలజీలో %మీూ% పూర్తి చేసింది. ఆమె కుటుంబంలో నాల్గొవ తరం వైద్యురాలిగా, కుటుంబ వారసత్వం అయిన చల్లా ఆసుపత్రిని లీడ్ చేస్తున్నారు.



## మెదడే కాదు శరీరంలో ఈ పార్ట్‌కి కూడా జ్ఞాపక శక్తి ఉంటుందట..



జ్ఞాపకాలు సాధారణంగా మెదడులో శాశ్వతంగా నిక్షిప్తమై ఉంటాయనే విషయం అందరికీ తెలిసు. కానీ ఈ విధంగా శరీరంలోని ఏ ఇతర భాగాలు జ్ఞాపకాలను నిల్వ చేసుకోలేవు. అయితే తాజా అధ్యయనంలో ఆసక్తికర విషయాలు వెల్లడయ్యాయి. అదేంటంటే.. ఒక్క మెదడు మాత్రమేకాకుండా ఇతర శరీర భాగాలు కూడా సంగతులను గుర్తుంచుకునే సామర్థ్యం కలిగి ఉంటాయటు. వినేందుకు ఆశ్చర్యంగా ఉన్నా.. స్వయంగా పరిశోధకులే ఈ విషయాన్ని చెబుతున్నారు. వీరి అధ్యయనం ప్రకారం మెదడు మాత్రమే కాదు, మీ శరీరంలోని ఇతర భాగాలు కూడా జ్ఞాపకాలను నిల్వ చేస్తాయని తేలింది. ఇతర శరీర భాగాలు జ్ఞాపకాలను ఎలా నిల్వ చేస్తాయి?

మెదడు కణాలు మెమరీ జన్యువులను సక్రియం చేస్తాయి. వాటి నిర్మాణాన్ని పునర్వ్యవస్థీకరిస్తాయి. ఇదే ప్రక్రియ శరీరంలోని ఇతర కణాలలో కూడా జరుగుతున్నట్లు పరిశోధకులు గమనించారు. వివిధ రసాయన సంకేతాలకు ప్రతిస్పందించడం, జ్ఞాపకశక్తి, అభ్యాస ప్రక్రియలు కూడా ఈ కణాలలో కనిపించినట్లు పరిశోధకులు వెల్లడించారు. నేచర్ కమ్యూనికేషన్స్ జర్నల్‌లో ప్రచురించబడిన ఆ పరిశోధన అధ్యయనం.. మెదడు రుగ్మతలకు చికిత్స చేయడానికి కొత్త మార్గాన్ని కనుగొన్నట్లు పేర్కొంది. అమెరికాలోని న్యూయార్క్ విశ్వవిద్యాలయానికి చెందిన రచయిత నికోలాయ్ శరీరంలోని ఇతర కణాలు కూడా జ్ఞాపకాలను నిల్వ చేస్తాయని తెలిపారు.

మెదడు కణాల మాదిరిగానే నాన్-బ్రెయిన్ కణాలు కూడా ఆన్ అవుతాయని పరిశోధకులు కనుగొన్నారు. నాన్-బ్రెయిన్ కణాలలో జ్ఞాపకశక్తికి సంబంధించిన జన్యువులు చురుకుగా ఉన్నాయో లేదో తెలుసుకోవడానికి పరిశోధకులు ప్రోటీన్‌ను ఉపయోగించారు. రసాయన సంకేతాలు పునరావృతం కావడంతో, మెదడు పని చేసే విధంగానే ఈ కణాలలోని మెమరీ జన్యువులు కూడా సక్రియం కావడం ప్రారంభించాయని కనుగొన్నారు. 2018 పరిశోధనలో కిడ్నీలను మానవ శరీరంలో రెండవ మెదడుగా పరిశోధకులు గుర్తించారు. ఇది వెన్నుపాము కంటే ఎక్కువ న్యూరాన్‌లను కలిగి ఉంటుందట. శరీరం కేంద్ర నాడీ వ్యవస్థ నుంచి పూర్తిగా భిన్నంగా పనిచేస్తుంది.

## కుండల్లో జీడిమొక్కలను పెంచేద్దామా..?





సంపూర్ణ ఆరోగ్యం కోసం మనం కేవలం ఆహారం తింటే సరిపోదు. అదనపు పోషకాలను కూడా తీసుకోవాలి. అప్పుడే ఆరోగ్యంగా జీవిస్తాం. అనారోగ్యాలు దరి చేరకుండా ఉంటాయి. మన ఆరోగ్యానికి మేలు చేసే వాటిలో డ్రైఫ్రూట్స్ చాలా కీలకం. వాటిలో జీడిపప్పు మనకు అందరికీ తెలిసిందే. దీనిలో అనేక పోషక విలువలు ఉన్నాయి. విటమిన్ ఇ, బి, కె, కాపర్, జింక్, మెగ్నీషియం తదితర అనేక పోషకాలు లభిస్తాయి. నీటి వసతి తక్కువగా ఉండి, ఎండలు ఎక్కువగా కాసే ప్రాంతాల్లో జీడిమామిడి తోటలు కనిపిస్తాయి. ఏడాదికి ఒకసారి వీటిని దిగుబడి వస్తుంది. జీడిమామిడి పండ్లకు వచ్చే గింజలను సేకరించి, ప్రాసెసింగ్ చేసి జీడిపప్పును తయారు చేస్తారు. తమిళనాడు, కర్ణాటక, ఆంధ్రప్రదేశ్, గోవా, కేరళ, మహారాష్ట్ర,పశ్చిమ బెంగాల్ లో ఎక్కువగా ఉత్పత్తి జరుగుతుంది.ప్రస్తుతం హైబ్రీడ్ జీడి మొక్కలు అందుబాటులోకి వచ్చాయి. వీటిని ఇంటిలో కుండలలో పెంచుకోవచ్చు. రెండు అడుగుల లోతు గల కుండీలను తెచ్చుకోవాలి. వాటిలో మొక్కలను నాటి సంరక్షించాలి. వీటికి ఖర్చు చాలా తక్కువ, సులభంగానే సాగు చేసుకోవచ్చు. హైబ్రీడ్ జీడి మొక్కల ఎత్తు చాలా తక్కువగా ఉంటుంది. ఇంట్లో పెంచుకోవడానికి ఎలాంటి ఇబ్బంది ఉండదు. కేవలం కుండలో వీటిని నాటి, జాగ్రత్తగా చూసుకోవాలి. నాటిన మూడేళ్ల తర్వాత పెరగడం ప్రారంభిస్తాయి. సుమారు ఆరు నుంచి ఏడు సంవత్సరాల తర్వాత ఉత్పత్తి మొదలవుతుంది.

ఒక మొక్క నుంచి దాదాపు ఏడు కిలోల జీడిగింజలు వస్తాయి. ఒక కుండీలో ఐదు మొక్కలు నాటితే సుమారు 40 కిలోల దిగుబడి వస్తుంది. వీటిని ప్రాసెస్ చేసి జీడిపప్పును తీయవచ్చు. తద్వారా ఏడాదికి వేల రూపాయలను ఆదా చేసుకునే అవకాశం ఉంటుంది. అలాగే స్వచ్ఛమైన, నాణ్యమైన జీడిపప్పును తీనే వీలు కలుగుతుంది. ప్రస్తుతం మార్కెట్ లో కిలో జీడిపప్పు దాదాపు రూ.1200 వరకూ పలుకుతోంది. జీడిపప్పు ఆరోగ్యానికి ఎంతో మంచింది. చలికాలంలో తినడం వల్ల ఎంతో మేలు జరుగుతుందని వైద్యులు చెబుతున్నారు. క్రమం తప్పకుండా తీసుకుంటే గుండె సంబంధ వ్యాధులకు దూరంగా ఉండవచ్చు. హైబ్రీడ్ జీడి మొక్కలను ఏ కాలంనైనా పెంచుకోవచ్చు. అయితే జూన్ నుంచి డిసెంబర్ అనుకూలంగా ఉంటుందని రైతులు చెబుతారు.

## టీమిండియా కోచ్‌పై నెటిజన్లు ఆగ్రహం




భారత క్రికెట్ జట్టు ఆస్ట్రేలియా పర్యటనకు బయలుదేరింది. కెప్టెన్ రోహిత్ శర్మ మినహా మిగతా ఆటగాళ్లందరూ టెస్టు సిరీస్ కోసం ఆది, సోమవారాల్లో ముంబై నుంచి పెర్త్‌కు బయలుదేరారు. తాజాగా కోచ్ గౌతమ్ గంభీర్ కూడా విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ కాన్ఫరెన్స్‌లో గంభీర్ చాలా ప్రశ్నలకు సమాధానమిచ్చాడు. సోమవారం ముంబై నుంచి పెర్త్ వెళ్లే ముందు గంభీర్ తన ఇన్‌స్టాగ్రామ్ ఖాతాలో ఓ వీడియోను పోస్ట్ చేశాడు. ఈ పోస్ట్ ఒక సంస్థ ప్రకటనకు సంబంధించింది. అందులో గంభీర్ స్వయంగా నటిస్తున్నట్లు కనిపించింది. గంభీర్ ఈ వీడియోను పోస్ట్ చేసిన వెంటనే, ఇర్ఫాన్ పఠాన్, హర్భజన్ సింగ్ వంటి మాజీ క్రికెటర్లు అతని నటనను ప్రశంసించడం ప్రారంభించగా, మరికొందరు నెటిజన్లు ఆగ్రహం వ్యక్తం చేశారు.వాస్తవానికి గౌతమ్ గంభీర్ చేసిన ఈ ప్రకటన క్రిప్టోకరెన్సీ ట్రేడింగ్ ప్లాట్‌ఫారమ్‌కు చెందింది. క్రిప్టోకరెన్సీకి భారతదేశంలో చట్టబద్ధత లేదు. క్రిప్టోకరెన్సీకి సంబంధించిన కంపెనీ ప్రమోషన్స్‌లను ఇండియన్ బోర్డ్ నిషేధించింది. క్రిప్టో మాత్రమే కాదు, బెట్టింగ్ కంపెనీలపైనా కూడా బీసీసీఐ నిషేధం విధించినట్లు అప్పట్లో వార్తలు వచ్చాయి. . దీంతో టీమిండియా హెడ్ కోచే క్రిప్టోకరెన్సీని ప్రమోట్ చేయడం పట్ల పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. %దీజజ×% క్రిప్టోకరెన్సీ లేదా దానికి సంబంధించిన కంపెనీలను ప్రోత్సహించకుండా ఆటగాళ్లను నిషేధిస్తూ వస్తుంది. కానీ ఎప్పుడు కూడా క్రిప్టోకరెన్సీకి సంబంధించి బహిరంగంగా ఎలాంటి ప్రకటన చేయలేదు.

Printed published and owned by Godishala Somaiah published from # 15-76,Medipally, Ghatkesar,Ranga reddy,Dist,Printed at Sri SehaSai Printers,IDA BalaNagar, Hyderabad,Editor : Godishala Somaiah,email:nhnews24@gmail.com,ph 9912580066,RNI APTEL/2012/45237..